మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి

మెట్‌పల్లి : సమావేశంలో మాట్లాడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- చెరువులో చేప పిల్లల విడుదల

మెట్‌పల్లి, అక్టోబర్ 23: మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. వెంకట్రావుపేట గ్రామ శివారులోని పెద్దచెరువులో ప్రభుత్వ పంపిణీ చేసిన చేపపిల్లలను బుధవారం ఆయన వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేశారన్నారు. చేపలను విక్రయించేందుకు వాహనాలను ఇచ్చినట్లు తెలిపారు. కాళేశ్వరం జలాలతో చెరువులు, కుంటలు కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. జూన్‌లో ఇవ్వాల్సిన చేపపిల్లలను కాంగ్రెస్ అక్టోబర్‌లో పంపిణీ చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతకు ఇది నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, మత్స్యశాఖ జిల్లా అధికారి విజయ్, మున్సిపల్ కమిషనర్ మోహన్, మత్స్యకారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై దృష్టిసారించాలి

కోరుట్ల రూరల్/కోరుట్ల, అక్టోబర్ 23: అభివృద్ధి పనులతోపాటు పారిశుధ్యంపై అధికారులు దృష్టిసారించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వం మంజూరు చేసిన రహదారుల పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో గ్రామాల్లో వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. ఇందిరమ్మ కమిటీల్లో అనర్హులకు చోటు కల్పించడం సరికాదన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 42 మందికి రూ.10,92,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన నరేశ్‌కు రూ.75 వేల విలువైన ఎల్వోసీ అందజేశారు. కోరుట్ల ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సునీతా రాణి తండ్రి వేముల లక్ష్మీపతి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఘయూం, కౌన్సిలర్ బట్టు సునీల్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ కాశీరెడ్డి మోహన్‌రెడ్డి, అన్వర్, అమీర్, రహీంపాషా, బొమ్మ రాజేశం, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భూముల సర్వే పకడ్బందీగా చేపట్టాలి

కోరుట్ల రూరల్ : బిలాల్‌పూర్‌లో ప్లాట్ల డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న కలెక్టల్ సత్యప్రసాద్

- కలెక్టర్ సత్యప్రసాద్
- జిల్లాలో పలుచోట్ల పర్యటన

జగిత్యాల/కోరుట్ల రూరల్, అక్టోబర్ 23: ప్రభుత్వ భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని 21వార్డులోని బిలాల్‌పూర్ ఎల్ఆర్ఎస్ అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ, కోరుట్ల మండలం మోహన్‌రావుపేట్ శివారు, జగిత్యాల మండలం తాటిపెల్లి శివారులో ఎన్‌హెచ్-63 నిర్మాణం కోసం జాతీయ రహదారుల అథారిటీ సర్వేను పరిశీలించారు. జాతీయ రహదారి నిర్మాణంలో భూమి, ఇండ్లు కోల్పోతున్న వారికి నష్టపరిహారం అంచనాల విలువలను రూపొందించాలన్నారు. అలాగే నిర్వాసితుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఇక్కడ ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషన్ తిరుపతి, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

జగిత్యాల, అక్టోబర్ 23: సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోషల్ వెల్ఫేర్‌స్కూల్స్, కాలేజీలు, మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే, కేజీవీబీ, మోడల్‌స్కూల్, రెసిడెన్షియల్, ప్రభుత్వ హాస్టల్లో ఉన్న మౌలిక వసతులపై జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆర్‌సీవో అధికారులతో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఆరా తీశారు. కార్యక్రమంలో డీఈవో జగన్‌మోహన్‌రెడ్డి, ఆయాశాఖల అధికారులు సాయి బాబా, రాజ్‌కుమార్ ఉన్నారు.

నాణ్యమైన విద్యాబోధన చేయాలి

కోరుట్ల, అక్టోబర్ 23: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, జూనియర్ కళాశాలను బుధవారం ఆయన సందర్శించారు. తరగతి గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య నందించడమే సర్కారు లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించిన కలెక్టర్ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కిచెన్, స్టోర్ రూమ్‌ను పరిశీలించి, విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట కోరుట్ల ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీనివాస్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

పోలీసు అమరవీరులకు నివాళి

జగిత్యాల టవర్ సర్కిల్, అక్టోబర్ 23: భారత సురక్ష సమితి ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో అమరవీరుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, వేముల పోచమల్లు, మాజీ కౌన్సిలర్ బండారి మల్లి కార్జున్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, అంజన్న, దేవరాజం, గంగారాం, కట్ట విజయ్, సత్తి , బాలన్న తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, Chiluka Bharath S/o. Chiluka Sathaiah, Mother Name Chiluka Rama (Old Name) H.No. 2-61/1, Narsingapur, Moodapalli, Chandurthi Mandal Rajanna Sircilla Dist. My Mother Name Was Changed to CHILUKA RAMADEVI (New Name)
NTK-00000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

కళాశాలలో వసతులు కల్పిస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

జగిత్యాల, అక్టోబర్ 23: కళాశాలలో పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రూ. 5 కోట్లతో చేపడుతున్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలోపు అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్ భవనం రెండో అంతస్తు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీర్‌పూర్ మండలానికి కస్తూర్బా మంజూరైందని, దీపావళి తర్వాత ప్రారంభిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లా విద్య, వైద్యానికి హబ్‌గా మారిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఎస్‌కేఎన్ఆర్ ప్రిన్సిపాల్ అశోక్, విద్యాశాఖ ఈఈ అనిత సింగ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, సీపీడీసీ సభ్యులు శ్రీలత, ఖాన్ జియా, కౌన్సిలర్లు చుక్క నవీన్, కూసరి అనిల్, కోరే గంగమల్లు, కూతురు రాజేశ్, క్యాదాసు నవీన్, పిట్ట ధర్మరాజు, ముస్కు నారాయణ రెడ్డి, నాయకులు రామ్మోహన్ రావు, డిష్ జగన్, చెట్‌పల్లి సుధాకర్, గడ్డం నారాయణ రెడ్డి, సుమన్ రావు, కూతురు శేఖర్, గట్టు రాజు, మహేశ్, ప్రవీణ్ రావు, రాజు, శ్రీనివాస్, మహేశ్, శ్రీనివాస్ రావు, ముకీద్, అజిత్ రావు, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా జగిత్యాల అభివృద్ధి

జగిత్యాల పట్టణం జిల్లా కేంద్రంగా మారడంతో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వివేకానంద మినీస్టేడియంలో జగిత్యాల పురపాలక సంఘానికి కేటాయించిన తొమ్మిది నూతన స్వచ్ఛ ఆటోలను అదనపు కలెక్టర్ గౌతంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సహకారంతోనే పట్టణంగా పరిశుభ్రంగా ఉందని, శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. ప్రజలు సరైన పద్ధతిలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి అందజేయాలన్నారు. ఐఎంఎ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని పట్టణ పారిశుధ్య కార్మికులకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ కమిషనర్ చిరంజీవి, డీఈ యాదగిరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాల రూరల్/మల్లాపూర్, అక్టోబర్ 23: పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి నరేశ్ రెడ్డి సూచించారు. అంతర్గాం గ్రామంలో బుధవారం ఆయన సుమారు 250 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ రవీందర్, మిర్యాల నాగేందర్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ రమేశ్, సహాయకులు షేక్‌అహ్మద్, పోచయ్య, బక్కయ్య, అనిల్, మాజీ ప్రజాప్రతినిధులు నారాయణ, శేఖర్ రెడ్డి, రైతులు స్వామిరెడ్డి, విష్ణ్నేష్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు. మల్లాపూర్ మండలం రాఘవపేటలో సుమారు 900 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి అశోక్ తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రవి, టైసిన్, శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

హార్వెస్టర్ యజమానులతో సమీక్ష

జగిత్యాల టౌన్, అక్టోబర్ 23: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వరి కోత యంత్రాల యజమానులతో బుధవారం అదనపు కలెక్టర్ రాంబాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హార్వెస్టర్ యజమానులు, డ్రైవర్లు వరి కోత దశకు వచ్చిన పిదపనే కోయాలన్నారు. యంత్రం నడిపేటప్పుడు ఇంజిన్ ఫ్యాన్ స్పీడ్ 18-19 ఆర్‌పీఎంగా ఉంచాలన్నారు. దీంతో వేగంగా తిరిగే ఫ్యాన్ గాలికి ధాన్యంలోని తాలు, తప్ప, పక్వానికి రాని గింజలు కొట్టుకుపోతాయని తెలిపారు. ఇందుకు హార్వెస్టర్ యజమానులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి రాంచందర్, డీసీఎస్‌వో జితేందర్‌రెడ్డి, డీఎంసీఎస్ జితేందర్‌ప్రసాద్, డీసీవో మనోజ్, డీటీవో శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బీట్‌లో దినుసుల కొనుగోలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 23: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం మక్కలు క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 1850, గరిష్ఠ ధర రూ. 2435 చొప్పున పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు. అలాగే, ఎంటీయూ 1010 రకం వరి ధాన్యానికి రూ. 1895 -1926, నువ్వులు రూ. 10,560-10,700 పలికినట్లు వివరించారు.

ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

జగిత్యాల అర్బన్, అక్టోబర్ 23: ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. శిఖం భూముల్లో లేని ప్లాట్లు, రెవెన్యూపరంగా ఇబ్బందులు లేని ప్లాట్లను క్రమబద్ధీకరించాలని సూచించారు. అలాగే, పట్టణంలోని బీట్ బజార్ వద్ద నిర్మిస్తున్న సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ భవనాన్ని పరిశీలించారు. పనుల్లో వేగం పెంచి, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, కమిషనర్ చిరంజీవి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ శరత్‌తేజ, టీపీవో శ్రీనివాస్, టీపీఎస్ ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కోరుట్ల రూరల్, అక్టోబర్ 23: మాదాపూర్ గ్రామంలో పట్టణానికి చెందిన వసుద దవాఖాన ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్యులు సింధు, విజయలక్ష్మి మహిళలకు వివిధ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులను మాజీ జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

ధర్మపురి, అక్టోబర్ 23: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఆయన ధర్మపురి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధ్యాపకులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రామయ్య, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మల్యాల, అక్టోబర్ 23: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని కరీంనగర్‌కు చెందిన డాక్టర్ బండారు నరేందర్‌రావు సూచించారు. తన స్వగ్రామం మల్యాల మండలం నూకపల్లిలో ఓటర్ నమోదు కార్యక్రమంపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు పలువురికి దరఖాస్తు ఫారాలు అందజేశాడు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో ఉంటానని, తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బండారు దివాకర్‌రావు, వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సిబ్బందికి శిక్షణ

జగిత్యాల రూరల్, అక్టోబర్ 23: ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి బుధవారం మండల ఐకేపీ కార్యాలయంలో మార్కెటింగ్ ట్యాబ్ ఎంట్రీ, ఐరిస్ వాడకంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనర్ రాంరాజ్ మాట్లాడుతూ, ప్రతి రైతు నుంచి ఆధార్ కార్డు, పట్టాపాసు పుస్తకం జిరాక్స్ ప్రతులు తీసుకుని రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. ఏపీఎం గంగాధర్, ఐకేపీ సీసీలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 23: వేంపేట గ్రామంలో మెట్‌పల్లి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సొసైటీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డితో కలిసి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. సహకార సంఘం ఉపాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, జడ్పీ మాజీ సభ్యుడు లింగారెడ్డి పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 23: ఆస్తి పంపకంలో నెలకొన్న విభేదాలతో పథకం పన్నిన తమ్ముళ్లు మరో వ్యక్తి సాయంతో అన్నను హత మార్చారని మెట్‌పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వర్‌రావు తెలిపారు. మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్య కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన పల్లెపు సాయిలు(36)కు ఇంటి స్థలం, పొలం విషయంలో అతడి తమ్ముళ్లు పల్లెపు చందు, పల్లెపు చిన్నితో పాటు అదే గ్రామానికి చెందిన గొల్ల సోమయ్యతో కొద్ది సంవత్సరాలుగా గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఒకరిపై ఒకరు దాడులు సైతం చేసుకోగా, మల్లాపూర్ ఠాణాలో కేసులు నమోదయ్యాయి. దీంతో కక్ష పెంచుకున్న చందు, చిన్ని, సోమయ్యతో కలిసి సాయిలును చంపేందుకు పథకం పన్నారు. ఈనేపథ్యంలో ఈనెల 20న మధ్యాహ్నం ఓబులాపూర్ బ్రిడ్జి కింద సాయిలు ఒంటరిగా ఉండడాన్ని గమనించిన సోమయ్య ఫోన్ ద్వారా చందు, చిన్నికి సమాచారం అందించాడు. దీంతో గతంలోనే మహారాష్ట్ర నుంచి తెప్పించుకున్న తల్వార్‌ను ఓ సంచిలో వేసుకొని ద్విచక్ర వాహనంపై బ్రిడ్జి వద్దకు వచ్చారు. ఎదురుగా వస్తున్న సాయిలును అడ్డుకొని గొడవపడ్డారు. తుంగలో జారిపడిన సాయిలు మెడపై చిన్ని, చందు ఒకరి తర్వాత ఒకరు తల్వార్‌తో దాడి చేయగా, పూర్తిగా తెగిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. అనంతరం ముగ్గురు రెండు ద్విచక్ర వాహనాలపై పరారయ్యారు. సాయిలు భార్య ఫిర్యాదు మేరకు మల్లాపూర్ ఠాణాలో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. కాగా, బుధవారం మల్లాపూర్ కనకసోమేశ్వరాలయ సమీపంలో నిందితులు ఉన్నట్లు వచ్చిన సమాచారం మేరకు సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్‌తో వెళ్లి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన తల్వార్‌తో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలిస్తామని డీఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, మల్లాపూర్, మెట్‌పల్లి ఎస్ఐలు కిరణ్‌కుమార్, చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి లేదు

కొడిమ్యాల, అక్టోబర్ 23: బీజేపీ మండల నాయకులకు చిత్తశుద్ధి లేదని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శించే అర్హత బీజేపీ నాయకులకు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రుణమాఫీ, కరెంట్ బిల్లు, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చిలువేరి నారాయణగౌడ్, నాయకులు గోగూరి నాగభూషన్‌రెడ్డి, సురుగు శ్రీనివాస్, గడ్డం చంద్రమోహన్, గోల్కొండ రాజు, ఎలగర్తి రవి, మహేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల రూరల్, అక్టోబర్ 23: జగిత్యాల రూరల్ మండలం పొలాస జడ్పీ ఉన్నత పాఠశాలలో 2002-03 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. పూర్వ విద్యార్థుల్లో ఒకరు మృతి చెందగా, బాధిత కుటుంబానికి రూ. 50 వేలు అందజేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు సూరజ్, శివశంకర్, జనార్దన్, లింగయ్య, వెంకటాచారి, రమేశ్, నాగలక్ష్మి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 23: చింతలపేటకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బద్ధం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. ఎమ్మెల్యే మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, తిరుపతి తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జగిత్యాల టౌన్, అక్టోబర్ 23: చల్‌గల్ మార్కెట్ యార్డులో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పీ రాంబాబు బుధవారం ప్రారంభించారు. రైతులు ఆరబెట్టి, శుభ్రం చేసిన ధాన్యాన్ని కేంద్రాలకు తేవాలని సూచించారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, సహకార అధికారి మనోజ్‌కుమార్, పౌరసరఫరాల అధికారి జితేందర్‌రెడ్డి, ఏవో రాంచందర్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

జగిత్యాల టౌన్, అక్టోబర్ 23: జిల్లా కేంద్రంలోని బీట్ బజార్‌లో గల వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మక్కలకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.2,225 మద్దతు ధర అందిస్తుందని తెలిపారు. ఇక్కడ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ హబీబ్ ఉన్నారు.

జాబితాపూర్‌లో సీఐ విచారణ

జగిత్యాల రూరల్, అక్టోబర్ 23: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకుడు మారు గంగారెడ్డి మంగళవారం గ్రామంలో హత్యకు గురికాగా, బుధవారం సీఐ కృష్ణారెడ్డి విచారణ చేపట్టారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. విచారణను వేగవంతం చేసినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా పోలీసు పికెటింగ్ నిర్వహించారు.

సభ్యత్వ నమోదు

రాయికల్, అక్టోబర్ 23: మండలంలోని కిష్టంపేట, అల్లీపూర్, ఆలూరు, రాయికల్, తదితర గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బోగ రమేశ్, ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం, నాయకులు వేముల సుధాకర్, ఎనగందుల శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

మెట్‌పల్లి, అక్టోబర్ 23: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన మార్గం భూదేవికి రూ.1.50 లక్షలు, ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన బీ సాయికుమార్‌కు రూ.2 లక్షల విలువైన ఎల్వోసీని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అందజేశారు. ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యేకు బాధితులు కృతజ్ఞతలు త